సాక్షి పశ్చిమగోదావరి

సోమవారం । 8 । ఏప్రిల్ । 2024



పేదలకు దానం.. పుణ్య మార్గం

ధనిక, పేద తారతమ్యం లేకుండా సంతోషంగా రంజాన్ జరుపుకోవాలన్నదే ఇస్లాం ప్రబోధం. రంజాన్ నాడు తప్పనిసరిగా పేదలకు సాయం చేస్తారు.


II లో



వైఎస్సార్‌సీపీలోకి చేరికలు

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై భారీగా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు.

II లో



న్యూస్‌రీల్

సచివాలయాలతో పారదర్శక పాలన

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



భట్లమగుటూరులో ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర : ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే కాకుండా రాష్ట్ర ప్రజలకు అవసరాలను గుర్తించి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని భట్లమగుటూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల ద్వారా సంక్షేమ పథకాలనుమారుమూల గ్రామాలకు సైతం పారదర్శకంగా అందించామన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు మరోమారు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి(వాసు), వైస్ఎంపీపీ ఈది అనిత ప్రవీణ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఈది యాకోబు, నాయకులు ఉన్నారు.

సంక్షేమ రాజ్యాన్ని కాపాడుకుందాం

ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్



చినపుల్లేరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు

ఉండి: సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుపై వేసి సంక్షేమ రాజ్యాన్ని కాపాడుకుందామని వైఎస్సార్‌సీపీ ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఆదివారం చినపుల్లేరులో సర్పంచ్ పెన్మత్స సావిత్రమ్మ, పెన్మత్స రామరాజు, దండ రమేష్ ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సీఎం జగన్ ప్రజలకు మేలు చేశారన్నారు. మరోమారు జగన్‌కు మద్దతు తెలిపి సంక్షేమ పథకాలు పొందేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతిపక్షాల తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి తమకు తెలియదని, మంచి చేసిన జగన్‌కు ఓట్లేసి గెలిపిస్తామని నియోజకవర్గ ప్రజలంతా ముక్తకంఠంతో చెబుతున్నారన్నారు. ఉండి ఎమ్మెల్యే సీటును సంక్షేమ సారథి సీఎం జగన్‌కు కానుకగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సీఎం జగన్ హయాంలో నియోజకవర్గంలో రూ.100 కోట్లకు పైగా రోడ్ల అభివృద్ధి, వేల కోట్ల సంక్షేమం జరిగిందన్నారు. జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

రోప్ స్కిప్పింగ్‌లో ప్రతిభ



తాడేపల్లిగూడెం: భోపాల్‌లోని ఎల్ఎన్‌సీటీ విశ్వవిద్యాలయంలో ఇటీవల జరిగిన ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ రోప్ స్కిప్పింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో తాడేపల్లిగూడెం నన్నయ వర్సిటీ క్యాంపస్‌లో ఫార్మసీ విద్యార్థిని వి.స్వూరోసీ రజత పతకం సాధించింది. ఆమెను ప్రిన్సిపాల్ టి.అశోక్, ఫార్మసీ బోధనా సిబ్బంది ఆమెను అభినందించారు.

టిల్లు స్క్వేర్‌కు విశేష ఆదరణ



ఏలూరు (ఆర్ఆర్ పేట): తాను హీరోగా నటించిన టిల్లు స్క్వేర్ చిత్రానికి ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని హీరో సిద్ధు జొన్నలగడ్డ సంతృప్తి వ్యక్తం చేశారు. చిత్ర విజయోత్సవంలో భాగంగా సినీ బృందం ఆదివారం నగరంలోని వీ మాక్స్ థియేటర్‌లో ప్రేక్షకులను పలకరించింది. అనంతరం విలేకరుల సమావేశంలో హీరో సిద్ధు మాట్లాడారు.

పొత్తులు.. కత్తులు

- పోలవరం కూటమిలో కుట్రల పర్వం
- జనసేన అభ్యర్థికి చుక్కలు చూపిస్తున్న టీడీపీ కేడర్
- అభ్యర్థిని మార్చాలంటూ చంద్రబాబు ఎదుట ఆందోళన
- టీడీపీ ఇన్‌చార్జి బొరగం నేతృత్వంలో వరుస ఆందోళనలు
- టీడీపీ, బీజేపీ లేకుండా ప్రచారం చేస్తున్న జనసేన అభ్యర్థి
- సామాజిక కోణమే అభ్యర్థి మార్పు నినాదానికి ప్రధాన అజెండా
- పోలవరం అసెంబ్లీ స్థానంలో రాజకీయ గందరగోళం



సాక్షి ప్రతినిధి, ఏలూరు : ఏలూరు జిల్లా పోలవరం అసెంబ్లీ టికెట్ ఎవరికి ఇచ్చినా ఓకే.. కలిసికట్టుగా పనిచేసుకుంటాం.. జనసేనకు ఇస్తే మేం సహకరిస్తామని టీడీపీ ఇన్‌చార్జి.. అలాగే టీడీపీకి ఇస్తే సహకరిస్తామని జనసేన నేతలు స్థానికంగా మాట్లాడుకున్నారు. ఆ తరువాత రెండు పార్టీల ముఖ్యులకు చెప్పారు. కట్ చేస్తే.. పోలవరం అసెంబ్లీ సీటును పొత్తుల్లో భాగంగా జనసేనకు కేటాయించారు. మొదటి రెండు మూడు రోజులు వ్యవహారమంతా బాగానే ఉంది. ఆ తరువాత నుంచి అసలు గొడవకు తెర లేచింది. జనసేన అభ్యర్థిని మార్చి టీడీపీకి ఇవ్వాలంటూ ఆ పార్టీ ఇన్‌చార్జి బొరగం శ్రీనివాస్ వర్గీయులు ఆందోళనలకు శ్రీకారం చుట్టారు. చంద్రబాబు కాన్వాయ్‌ని అడ్డగించి మరీ ఘెరావ్ చేయడంతో వివాదం తారాస్థాయికి చేరింది.

పేరుకే రిజర్వుడు నియోజకర్గం.. పెత్తనమంతా వారిదే..

పోలవరంలో పొత్తు పార్టీల్లోని నేతలు ఒకరిపై మరొకరు కత్తులు దూసుకుంటున్నారు. నిన్నమొన్నటి వరకు ధృతరాష్ట్ర కౌగిలిలో గడిపిన రెండు పార్టీల నేతలు కత్తులు దూసుకునే స్థాయికి చేరడం వెనుక ఇద్దరు అభ్యర్థులను నడుపుతున్న రెండు సామాజిక వర్గాలే ప్రధాన కారణమనే చర్చ నియోజకవర్గంలో బలంగా సాగుతోంది. తెలుగుదేశం పార్టీ పోలవరం ఇన్‌చార్జిగా బొరగం శ్రీనివాస్, జనసేన ఇన్‌చార్జిగా చిర్రి బాలరాజు కొనసాగుతున్నారు. పేరుకే ఇది రిజర్వుడు నియోజకవర్గం. జనసేనలో పవన్‌కళ్యాణ్ సామాజికవర్గం, టీడీపీలో చంద్రబాబు సామాజికవర్గం నేతలదే ఇక్కడ ఆధిపత్యం. రెండు సామాజిక వర్గాల నేతలు ఎవరికి సూచిస్తే ఆయా పార్టీ అభ్యర్థులుగా ఇప్పటివరకు రాజకీయం నడిచింది. 2014లో టీడీపీ నుంచి గెలిచిన మొడియం శ్రీనివాస్ 2019లో టికెట్ కోల్పోయారు. 2019లో బొరగం శ్రీనివాస్‌కు సీటు దక్కగా ఆయన ఓటమి పాలయ్యాడు. అయినా ఇన్‌చార్జిగా కొనసాగుతూ నియోజకవర్గంలో బాబు సామాజికవర్గ నేతల సహకారంతో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే జనసేన పార్టీలో మొదటి నుంచి కొనసాగుతున్న చిర్రి బాలరాజు 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత ఆయన ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. ఈ పరిణామాల క్రమంలో పొత్తులతో ప్రతిపక్ష పార్టీలన్నీ కూటమిగా ఏర్పడటంతో పోలవరంలో చిచ్చు రేగింది. పొత్తులకు ముందు వరకు టీడీపీ సీటు కోసం ఇన్‌చార్జి బొరగం శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్‌లు ప్రయత్నించారు. జనసేనకే టికెట్ అని ప్రకటించడంతో ఇద్దరూ రెండు రోజుల పాటు హడావుడి చేసి సర్దుకున్నారు.

నిరసనల పర్వం

జనసేన టికెట్ ఖరారుకు ముందు టీడీపీ దెందులూరు ఇన్‌చార్జి చింతమనేని ప్రభాకర్, పోలవరం టీడీపీ ఇన్‌చార్జి బొరగం శ్రీనివాస్, జనసేన ఇన్‌చార్జి చిర్రి బాలరాజులు జనసేన నేత నాదెండ్ల మనోహర్ వద్దకు వెళ్లారు. జనసేన టికెట్ తమ ఇద్దరిలో ఎవరికి ఇచ్చినా ఓకే అని, ఇబ్బంది లేదని మాట్లాడుకుని వచ్చారు. ఆ తరువాత రెండు రోజులకు జనసేన అభ్యర్థిగా చిర్రి బాలరాజును ప్రకటించారు. భీమవరంలో అప్పటివరకు టీడీపీ నేతగా ఉన్న పులపర్తి రామాంజనేయులుకు జనసేన కండువా కప్పి అభ్యర్థిగా ప్రకటించిన రీతిలో అవకాశం దక్కుతుందేమోనని బొరగం ఆశ పడ్డారు. అయితే జనసేన నేతకు టికెట్ ఇవ్వడంతో బాబు సామాజికవర్గ నేతల వర్గీయులతో కలిసి బొరగం వర్గీయులు నిరసనలకు తెరతీశారు.

ఆ సామాజిక వర్గ నేతల వద్దకు వెళ్లలేం

ప్రతి పనికీ పవన్‌కళ్యాణ్ సామాజికవర్గ నేతల వద్దకు తాము వెళ్లలేమని, అందుకే టికెట్ మార్చి టీడీపీ అభ్యర్థికి ఇవ్వాలంటూ బొరగం వర్గీయులు తెరపైకి కొత్త డిమాండ్ తీసుకొచ్చారు. రెండు రోజుల క్రితం తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో బస చేసిన చంద్రబాబునాయుడు క్యాంప్ వద్ద ధర్నాకు దిగి తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేయడం పోలవరంలో చర్చనీయాంశంగా మారింది. దీంతో అభ్యర్థి మార్పు ఉంటుందని టీడీపీ బలంగా నమ్ముతుండగా, జనసేన అభ్యర్థి మాత్రం టీడీపీ, బీజేపీ నేతలు ఎవరూ లేకుండానే పది రోజుల నుంచి ప్రచారం చేసుకుంటున్నారు. ఇక ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌యాదవ్ పోలవరం జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు నిర్వహించిన సభలకు హాజరుకావడం మరో చర్చగా మారింది.

అందరి సంక్షేమమే జగన్ లక్ష్యం

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



పెన్షనర్లకు అభివాదం చేస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్ : అన్నివర్గాల ప్రజలకు సంక్షేమం అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం, పింఛనుదారుల సంక్షేమ సంఘం భవనంలో విశ్రాంత ఉద్యోగులతో ఆదివారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాల నిర్మాతలు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులన్నారు. ఆలోచనాపరులైన విశ్రాంత ఉద్యోగులు మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. గత ప్రభుత్వానికి, జగన్ ప్రభుత్వానికి తేడా చూడాలన్నారు. గతంలో పార్టీలు ఎన్నికల సమయాల్లో ఇచ్చిన హామీల మేనిఫెస్టోను అధికారంలోకి వచ్చిన తర్వాత బుట్టదాఖలు చేసేవారని, అయితే సీఎం జగన్ హామీలను పక్కాగా అమలు చేస్తున్నారన్నారు. జగన్ పాలనలో 66.70 లక్షల మంది లబ్ధిదారులకు ఇంటికే పింఛన్ అందిస్తున్నారని, 31 లక్షల మంది పేదలకు ఇళ్లు, స్థలాలు ఇచ్చారన్నారు. తాడేపల్లిగూడెంలో వైఎస్సార్ హార్టీకల్చర్ యూనివర్సిటీ, పాలిటెక్నిక్ కళాశాల, ఆంధ్రా యూనివర్సిటీ క్యాంపస్ ఇప్పుడు నన్నయ యూనివర్సిటీ క్యాంపస్, రెండో ఫ్లైఓవర్ నిర్మాణం వంటి బృహత్తర కార్యక్రమాలు ఎవరి హయాంలో నిర్వహించారో ఆలోచించాలన్నారు. అభివృద్ధిని కాంక్షించే తనను ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

అవినీతికి తావు లేకుండా పథకాలు

మంత్రి కారుమూరి



వేల్పూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

తణుకు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతిఒక్కరూ ఓట్లేసి గెలిపించాలని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కోరారు. ఆదివారం సాయంత్రం తణుకు రూరల్ మండలం వేల్పూరు గ్రామంలో ఎస్సీ ప్రాంతంలో ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతికి తావులేకుండా వలంటీర్ల దారా సంక్షేమ పథకాలన్నింటిని గడప వద్దకే అందించామన్నారు. రాష్ట్రంలో మహిళల గౌరవాన్ని పెంచేలా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించే వలంటీర్లపై ప్రతిపక్ష నేత చంద్రబాబు కక్ష గట్టి వారిని వృద్ధులకు పింఛన్‌లను ఇవ్వకుండా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి దూరం చేశారని దుయ్యబట్టారు. వచ్చే జూన్‌లో వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టిన వెంటనే వలంటీర్ల ద్వారా ఇంటింటికీ పథకాలు అందిస్తామన్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలంతా దృష్టిలో ఉంచుకుని ఓట్లు వేయాలని కోరారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు నున్న దుర్గాప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, ఎంపీటీసీలు సుజాత, జస్పాల్, నాయకులు ఉన్నారు.

18 నుంచి నామినేషన్ల ప్రక్రియ

- జిల్లాలో 1,463 పోలింగ్ కేంద్రాలు
- కలెక్టర్ సుమిత్‌కుమార్



భీమవరం(ప్రకాశంచౌక్) : సాధారణ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఈనెల 18 నుంచి ప్రారంభమవుతుందని, నామినేషన్లు వేయడానికి వచ్చే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ఈనెల 18 న ప్రారంభమై 25తో ముగుస్తుందన్నారు. నామినేషన్ పత్రాల పరిశీలన 26న, నామినేషన్ పత్రాల ఉపసంహరణ ప్రక్రియ 29న ముగుస్తుందన్నారు. మే 13న ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో 1,463 పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, ర్యాంప్, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించామన్నారు. ఎన్నికల సంఘ మార్గదర్శకాల మేరకు 120 శాతం ఈవీఎంలు సిద్ధంగా ఉంచామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించామని వాటి వద్ద వెబ్ క్యాస్టింగ్, అబ్జర్వర్ల నిఘా ఉంచామన్నారు. సర్వీస్ ఓటర్లు, విధుల్లో ఉండే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వినియోగించుకునే అంశాలపై అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

అభ్యర్థులూ.. నిబంధనలు పాటించాలి

భీమవరం కలెక్టరేట్‌లో ఈనెల 18 నుంచి నామినేషన్లు అందుబాటులో ఉంచుతామన్నారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులకు మూడు వాహనాలకే అనుమతి ఉందన్నారు. ఆర్ఓ కార్యాలయానికి వంద మీటర్ల వరకు మాత్రమే వాహనాలకు అనుమతి ఉందన్నారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులతోపాటు మరో నలుగురు మాత్రమే లోనికి వెళ్లడానికి అనుమతిస్తామని స్పష్టం చేశారు. ఒక్కో అభ్యర్థి నాలుగు నామినేషన్ పత్రాలు వేయడానికి అవకాశం ఉందన్నారు. అఫిడవిట్, ఓటు ధ్రువీకరణ పత్రం, పార్టీ బలపరిస్తే సంబంధిత ధ్రువీకరణ పత్రాలు, బ్యాంక్ ఖాతాలు నామినేషన్‌తో పాటు సమర్పించాల్సి ఉందన్నారు. అభ్యర్థిపై క్రిమినల్ కేసులు ఉంటే పత్రికలు, చానల్స్‌లో ముందస్తుగా ప్రకటన ఇవ్వాలన్నారు.

పక్కాగా కోడ్ అమలు

ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలు చేయడానికి ప్రతి మండలంలో బృందాలను ఏర్పాటుచేశామన్నారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్, ఫ్లయింగ్ స్క్వాడ్, సెక్టార్ అధికారులు జిల్లాలో సమర్థంగా పనిచేస్తున్నాయన్నారు. అభ్యర్థులు ప్రచారాల కోసం ముందుగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల కింద కేసులు నమోదయ్యాయని, సీ-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిశీలించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మద్యం కొనుగోలు, అమ్మకాలపై నిరంతర పరిశీలన చేస్తున్నామని, నగదు తరలింపుపై నిఘా పెట్టామన్నారు. హోమ్ ఓటింగ్ విధానం తప్పనిసరి కాదని, దివ్యాంగులు, 85 ఏళ్లు దాటి 40 శాతం పైబడి వికలాంగత్వం కలిగిన వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి ఓటు హక్కు కల్పిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఆర్యవైశ్యులపై చంద్రబాబు వ్యాఖ్యలు తగవు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు బలభద్రుని బాలరెడ్డియ్య

పాలకొల్లు అర్బన్: రావులపాలెం బహిరంగ సభలో చంద్రబాబు ఆర్యవైశ్యులను కించపరిచే విధంగా మాట్లాడిన తీరు బాధాకరమని, తక్షణం ఆయన బహిరంగంగా ఆర్యవైశ్యులకు క్షమాపణ చెప్పాలని వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు బలభద్రుని బాలరెడ్డియ్య డిమాండ్ చేశారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం పట్టణ కిరాణా వర్తకులు, ఆర్యవైశ్యులు సంయుక్తంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడారు. కిరాణా షాపుల్లో ఆర్యవైశ్యులు గంజాయి విక్రయిస్తున్నారంటూ చేసిన వ్యాఖ్యలతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని ఏఎంసీ డైరెక్టర్, పట్టణ కిరాణా వర్తక సంఘ గౌరవాధ్యక్షుడు సన్నిశెట్టి లీలాభవన్నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. పాలకొల్లు వంటి పట్టణంలో ఆర్యవైశ్యులు నీతి, నిజాయితీగా వ్యాపారాలు చేసుకుంటూ సేవా కార్యక్రమాల్లో ముందుంటారని, అలాంటి తమ కులస్తులను ప్రస్తావిస్తూ గంజాయి విక్రయదారులుగా చిత్రీకరించడం 40 ఏళ్ల నుంచి రాజకీయాలు నడుపుతున్న చంద్రబాబుకి తగదని పట్టణ కిరాణా వర్తకుడు పైడి వీరాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య సంఘ, కిరాణా వర్తక సంఘ నాయకులు నంబూరి శ్రీగంగా పవన్‌కుమార్, మామిడి వెంకటేశ్వరరావు (బాబు), సోమిశెట్టి వెంకట సుబ్బయ్య, బంగారు సాయిరామ్ కుమార్ పాల్గొన్నారు.

రానున్న రోజుల్లో మరింత సంక్షేమం

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



వారతిప్పలో ప్రచారం చేస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

మొగల్తూరు: మీ చల్లని దీవెనలతో మరోసారి రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చేలా బలపర్చాలని చీఫ్ విప్, నరసాపురం అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండలంలోని వారతిప్ప గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ముందుగా గ్రామంలోని విజయదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ మహిళలకు చేకూరిన లబ్ధిని వివరించారు. గ్రామంలో మురుగు నీరు పారే సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకురాగా రాబోయే రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తానన్నారు. గ్రామంలో సచివాలయం ఏర్పాటు చేసి, ప్రతి 50 కుటుంబాలకు వలంటీర్లను నియమించామని చెప్పారు. సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా అని ప్రసాదరాజు అడగ్గా, అందరికీ అందుతున్నాయని, సీఎం జగన్‌కు ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా గూడూరి ఉమాబాలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. జగన్ మరోమారు అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని చెప్పారు. ఆయన వెంట జెడ్పీటీసీ తిరుమాని బాపూజీ, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు తిరుమాని వరలక్ష్మి, లింగం ఏసుబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు కర్రి ఏసుబాబు, బర్రి శంకరం ఆండ్రాజు చల్లారావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, బందన పూర్ణచంద్రరావు, తిరుమాని శివనాగరాజు, కారాడి వెంకటేశ్వర్లు, కొల్లాటి కొండయ్య తదితరులు ఉన్నారు.

బీసీలపై నిమ్మలది కపట ప్రేమ

ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గుడాల గోపి

పాలకొల్లు సెంట్రల్: గత టీడీపీ పాలనలో అప్పటి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బీసీ నాయకుడు అంగర రామ్మోహనరావుకు నియోజకవర్గంలో కనీసం ఒక్క ఫ్లెక్సీ కూడా కట్టుకునే హక్కు లేకుండా చేసిన ఘనత పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడిదని, అలాంటి వ్యక్తి నేడు జయహో బీసీ అంటూ జపం చేస్తుండటం ఆశ్చర్యంగా ఉందని వైఎస్సార్‌సీపీ పాలకొల్లు అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) అన్నారు. ఆదివారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో బీసీ ఎమ్మెల్సీ అంగరను నడిరోడ్డుపై దుర్భాషలాడి, కొట్టుకునే పరిస్థితికి దిగజారిన ఘనత ఎమ్మెల్యే నిమ్మలది కాదా అని ప్రశ్నించారు. బీసీలపై అంత ప్రేమ ఉంటే పాలకొల్లు టీడీపీ టికెట్ బీసీలకు ఇచ్చి ఔదార్యాన్ని నిరూపించుకోవచ్చు కదా అని సలహా ఇచ్చారు. చంద్రబాబు ప్రజాగళం సభలో వైఎస్సార్‌సీపీ నాయకులు వలస వచ్చారని, సూట్‌కేసులతో డబ్బులు తీసుకువచ్చారని వ్యాఖ్యలు చేయడం నిమ్మలకు విజ్ఞత కాదన్నారు. నిమ్మల ఎమ్మెల్యే కాక ముందు వీరవాసరం మండలం ఏ నియోజకవర్గంలో ఉందో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని కోరారు. తాను ఎప్పుడూ ప్రజల సొమ్ములు వసూలు చేసి దోచుకోలేదని ఎమ్మెల్యే నిమ్మలకు చురక అంటించారు. నిమ్మల మాదిరి డ్రామాలు ఆడనని, నియోజకవర్గ ప్రజలకు ఏంచేయాలో అది చేసి చూపిస్తానని అన్నారు. జనసేన నాయకుడు బన్ని వాసును ప్రచార రథంపైకి ఎందుకు ఎక్కించలేదని ప్రశ్నించారు. దమ్మయ్యపతి మురుగుకోడు పనుల్లో నిమ్మల కమీషన్లు దండుకున్నారని, దీనిపై ఎందుకు మాట్లాడలేదన్నారు. ఎమ్మెల్యే నిమ్మలపై తాము చేసే ప్రతి ఆరోపణలకు ఆధారాలు ఉన్నాయని, అలాగే నిమ్మల తనపై చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపించే దమ్ముందా అని సవాల్ విసిరారు. హుందాగా రాజకీయాలు చేయాలని, చౌకబారు విమర్శలు తగదన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రజలకు మంచి చేశామని, మీ కుటుంబంలో మంచి జరిగితేనే ఓట్లు వేయండని సీఎం జగన్ ధైర్యంగా అడుగుతున్నారని, చంద్రబాబులా చౌకబారు రాజకీయాలు చేయడం లేదని గుడాల గోపి అన్నారు. యడ్ల తాతాజీ, అడబాల వెంకటరమణ పాల్గొన్నారు.

పేదలకు దానం.. పుణ్య మార్గం

చింతలపూడి: ధనిక, పేద తారతమ్యం లేకుండ ప్రతి ఒక్కరూ సంతోషంగా రంజాన్ పండుగను జరుపుకోవాలన్నదే ఇస్లాం ప్రబోధం. రంజాన్ పండుగ నాడు తప్పనిసరిగా పేదలకు సాయం చేస్తారు. దైవం కోసం , దైవ ప్రసన్నత పొందడానికి ఒక బాధ్యతగా సంపదలో కొంత మొత్తాన్ని పేదలకు అందించడమే ఈ జకాత్ ముఖ్య ఉద్దేశం. రంజాన్ నెలలో ముస్లింలు విధిగా జకాత్(దానం) చెల్లిస్తారు.

దగ్గరి బంధువులకు దానానికి ప్రాధాన్యం

సంపద అంటే బంగారం, వెండి, పాడి పశువులు, నగదు, పంటలు, వ్యాపార సామాగ్రి, మొదలైనవి. నిరుపేదలకు, రుణగ్రస్తులకు రుణభారం నుంచి విముక్తి చేయడానికి, ధర్మ ప్రచారానికి ,పేద, ధనిక అంతరాలు రూపు మాపడానికి జకాత్ తోడ్పడుతుందని నమ్ముతారు. జకాత్ అంటే పరిశుద్ధ పరిచేదని అర్థం. పేదలకు దానం చేయడాన్ని కూడా జకాత్ అంటారు. ముస్లింలకు విధించిన ఐదు ప్రాథమిక విధుల్లో జకాత్ ఒకటి. ఇలా రంజాన్ నెలలో జకాత్ చేయడం దేవునికి కృతజ్ఞతలు తెలుపడంలో భాగం అని భావిస్తారు. తొలుత దగ్గరి రక్త సంబంధీకులకు ఇస్తారు. దగ్గరి బంధువులు ఆకలితో అలమటిస్తూ ఉంటే వారికి దానం చేయకుండా ఇతరులకు జకాత్ ఇస్తే అది చెల్లదని ఖురాన్ చెబుతోంది. ఆ తరువాత ఇతర బంధువులు, స్నేహితులు, గ్రామంలోని పేదలకు ఇవ్వాలి. జకాత్‌లో భాగంగా పేదలకు పండగ సరుకులు, కొత్త దుస్తులు, నిత్యవసరాలు పంపిణీ



చింతలపూడిలో పేద ముస్లింలకు కొత్త దుస్తులు, నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం(ఫైల్)

చేస్తారు. కష్టకాలంలో ఆదుకోవడమేకాక ఈ దానాన్ని గుప్తంగా ఉంచుతారు. మధ్యతరగతి వారు సాధారణ జీవితం గడిపే వారు జకాత్ పరిధిలోకి రారు. సాధారణ జీవితానికి మించి ఆదాయ వనరులు ఉన్న వారు తప్పని సరిగా జకాత్ చెల్లించాల్సి ఉంటుంది. తమ వద్ద అదనంగా ఉన్న ప్రతి 100 రూపాయలకు 2.50 రూపాయల వంతున లెక్కించి చెల్లించాలి. జకాత్ మొత్తాన్ని రంజాన్ పండుగ నమాజ్‌కు ముందు రోజే పేదలకు చెల్లించాలి.

గత 54 ఏళ్లుగా పేదలకు సాయం

రంజాన్ పండుగను పురస్కరించుకుని చింతలపూడిలోని అంజుమన్ మహఫిజుల్ ఇస్లాం కమిటీ, జమాతే ఇస్లామీ హింద్‌లు సంయుక్తంగా ఏటా పండుగకు సరుకులు పంపిణీ చేస్తోంది. గత 54 ఏళ్లుగా ఏటా జమాతే ఇస్లామీ హింద్ సమాజ సేవా కార్యక్రమాల్లో భాగంగా పేదలకు సహాయ సహకారాలు అందిస్తోంది. సంస్థకు విరాళాలు, జకాత్, ఫిత్రాల రూపంలో వచ్చే సొమ్ముతో జిల్లాలోని చింతలపూడి, లింగపాలెం, కొత్తపల్లి, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, తెలంగాణా రాష్ట్రం సత్తుపల్లి తదితర ప్రాంతాలకు చెందిన వందలాది పేద ముస్లిం కుటుంబాలకు ప్రతి సంవత్సరం కొత్త దుస్తులు, పండుగ సరుకులు పంపిణీ చేస్తున్నారు. ఐదున్నర దశాబ్దాలుగా క్రమం తప్పకుండ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

చేతనైన సాయం చేయాలి



పండగపూట ఏ ఒక్కరు పస్తులు ఉండకూడదు. ఆకలి విలువ తెలియచేసేదే రంజాన్ ఉపవాస దీక్ష. ప్రతి ముస్లిం సోదరుడు చుట్టుపక్కల ఉన్న పేదలకు చేతనైన సాయం చేయాలి. మనతో పాటు సంతోషంగా అందరూ పండుగ జరుపుకునేలా దాన ధర్మాలు చేయాలి.

ఎస్‌కె ఆజాద్‌బాబు –అజీం చారిటీ ఛైర్మన్

70 రెట్లు అధిక పుణ్యం



పవిత్ర రంజాన్ మాసంలో చేసే దాన ధర్మాలకు 70 రెట్లు అదనంగా పుణ్యం లభిస్తుంది. ప్రతి ముస్లిం విధిగా జకాత్ చెల్లించాలి. 50 గ్రాములు తక్కువ రెండు కిలోల గోధుమలు కాని లేదా అందుకు సమానమైన ధనాన్ని కాని దానం చేయాలి. ఐదున్నర దశాబ్దాలుగా పేద ముస్లిం కుటుంబాలకు కొత్త దుస్తులు, పండగ సరుకులు అందచేస్తున్నాం.

ఎండీ అక్బర్ అలీ, చింతలపూడి జమాతే ఇస్లామీ హింద్ నాయకుడు

విలువలతో కూడిన విద్యా బోధన



శశి అవగాహన సదస్సులో మాట్లాడుతున్న వైస్ ఛైర్మన్ మేకా నరేంద్రకృష్ణ

తాడేపల్లిగూడెం: శశి విద్యాసంస్థల్లో విలువలతో ఉన్న విద్యను అందిస్తున్నామని సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఐఐటీ, నీట్ ఫౌండేషన్ కోర్సుపై ఆదివారం పట్టణంలోని సంస్థలో అవగాహన కార్యక్రమం జరిగింది. గోపాలకృష్ణ మాట్లాడుతూ 44 ఏళ్లగా ప్రత్యేకమైన విద్యాప్రణాళికతో క్రమశిక్షణతో విద్యను అందిస్తున్నామన్నారు. ఈ సంస్థలో చదివిన విద్యార్థులు దేశ, విదేశాలలో ఉన్నత స్థానాలు పొందారన్నారు. వైస్ ఛైర్మన్ మేకా నరేంద్రకృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల పట్ల శ్రద్ధ చూపించాలన్నారు. ఐఐటీ, నీట్ సీట్లు పొంది ఉన్నత కొలువులు పొందుతున్నారన్నారు. శశి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేకా క్రాంతిసుధ, డైరెక్టర్ బూరుగుపల్లి రాధారాణి, తణుకు క్యాంపస్ ఇన్‌చార్జి నిమ్మగడ్డ రాజేంద్రప్రసాద్ , తాడేపల్లిగూడెం ఇన్‌చార్జి కె.జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మంగమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు



మంగమ్మ తల్లి దర్శనానికి పోటెత్తిన భక్తులు

బుట్టాయగూడెం: బుట్టాయగూడెం మండలం మారుమూల గ్రామమైన కామవరం సమీపంలోని అటవీప్రాంతంలో కొలువై పూజలందుకుంటున్న గుబ్బల మంగమ్మతల్లిని ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున తెల్లవారుజాము నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మర్లగూడెం అటవీప్రాంతంలో కొలువై ఉన్న పాటిమ్మ తల్లి, దుర్గమ్మ తల్లిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక



జాతీయస్థాయి యూత్ బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు

ఏలూరు రూరల్: జాతీయ స్థాయి యూత్ బాస్కెట్‌బాల్ పోటీలకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.కృష్ణారెడ్డి, కార్యదర్శి గవ్వ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. వీరిలో ఏలూరు కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థిని ఏ.రుత్విక్‌తో పాటు ఏలూరుకు చెందిన ఏ.ఈశ్వర్‌తేజ, మార్టేరుకు చెందిన ఎస్.కిషోర్, ఎస్.సందీప్ ఉన్నారని వెల్లడించారు. గత ఏడాది అల్లంపప్రులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారని వివరించారు. ఈ నెల 9వ తేదీ నుంచి 15 వరకూ పాండిచ్చేరిలో జరిగే 38వ జాతీయ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

కాల్వలో పడి కూలీ మృతి

భీమడోలు: పూళ్లలోని గోదావరి కాల్వలో కాలు జారిపడి ఆదివారం ఓ వ్యవసాయ కూలీ మృతి చెందాడు. గ్రామానికి చెందిన రంభ ఏసు(48) ప్రాణాలు కోల్పోయాడు. ఏసు ఉదయం పనికి వెళ్లి ఇంటికి వచ్చే క్రమంలో రేవులో స్నానం చేసేందుకు వెళ్లగా ఒక్కసారిగా కాలు జారి పడిపోయాడు. కాల్వలో గల్లంతు కావడంతో కుటుంబ సభ్యులు భీమడోలు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది కాల్వలో దిగి గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని గుర్తించి వెలికి తీశారు. భీమడోలు ఎస్సై వై.సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దెండులూరులో కూటమికి గట్టి షాక్

- వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ బీసీ సాధికారిత కమిటీ ఛైర్మన్ అశోక్‌గౌడ్
- పెదవేగి బీజేపీ మండల అధ్యక్షుడితో పాటు పలువురి చేరిక
- వైఎస్సార్‌సీపీలో చేరిన శంకర్ గౌడ్, భాను ప్రకాశ్



సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన చలమోలు అశోక్‌గౌడ్, డీబీఆర్‌కే చౌదరి, శంకర్ గౌడ్, పాలడుగు భాను ప్రకాష్.. చిత్రంలో దెండులూరు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

దెండులూరు: దెండులూరు నియోజకవర్గంలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. టీడీపీ బీసీ సాధికారిత కమిటీ రాష్ట్ర ఛైర్మన్, ఏపీ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చలమోలు అశోక్‌గౌడ్ ఆదివారం నెల్లూరులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, దెండులూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి డీబీఆర్‌కే చౌదరి కూడా వైఎస్సార్‌సీపీలో చేరారు. పెదవేగి టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జి, పెదవేగి మండల సీనియర్ నాయకులు పాలడుగు భానుప్రకాష్, పెదవేగి కోఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షుడు మేడికొండ శ్రీనివాసరావు, జిల్లా గౌడ సంఘం నేత ఎం.వరప్రసాద్, డీసీసీ కార్యదర్శి సీహెచ్ కిరణ్, బీజేపీ పెదవేగి మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్, జిల్లా గౌడ సంఘ యూత్ ప్రెసిడెంట్ ప్రసాద్‌లు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరిని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, ఎంపీ అభ్యర్థి సునీల్ కుమార్ యాదవ్‌లు పాల్గొన్నారు.

ఇది ట్రయల్ మాత్రమే: అబ్బయ్య చౌదరి

ఈ సందర్భంగా అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీలో ఆదరణకు లోటు లేదని, సముచిత స్థానాలకు కొదవ లేదని, ఇది ట్రయల్ మాత్రమేనన్నారు. మరింత మంది నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరతారని వివరించారు. ఇటీవలే దెండులూరు నియోజకవర్గంలో నాలుగు మండలాలకు చెందిన వందలాది మంది టీడీపీ, బీజేపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయన్నారు. గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చలమోలు అశోక్‌గౌడ్ చింతమనేని ప్రభాకర్ దాడులు, దౌర్జన్యాలు, కుల అహంకారం, అవమానాలు భరించలేక టీడీపీని వీడారని, స్వయంగా అశోక్‌గౌడ్ చెప్పిన సంగతి రాష్ట్ర ప్రజలు గమనించాలన్నారు. పెదవేగి మండల టీడీపీ, బీజేపీ కీలక నాయకులు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సైతం వైఎస్సార్‌సీపీలో చేరడం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనాదక్షత, వైఎస్సార్‌సీపీ పటిష్టతకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో దెండులూరు నియోజకవర్గ పరిశీలకులు, టీటీడీ బోర్డు మెంబర్ నెరుసు నాగ సత్యం, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, మండల పార్టీ అధ్యక్షులు జానంపేట బాబు, కామిరెడ్డి నాని, సొసైటీ ఛైర్మన్ చల్లగోళ్ళ భూస్వామి, పార్టీ నాయకులు గుత్తా ప్రసాద్, బాలస్వామి ఉన్నారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. అబ్బయ్య చౌదరి ప్రజాదరణలో దూసుకుపోతూ పటిష్ట ప్రణాళికతో దెండులూరును వైఎస్సార్‌సీపీకి అభేద్యమైన కోటగా మారుస్తున్నారన్నారు.2019 సీన్ రిపీట్ కోసం ఎదురుచూస్తున్నామన్నారుఉ. అబ్బయ్య చౌదరి కొడుతున్న దెబ్బలకు చింతమనేని 'అబ్బా' అంటున్నాడని, ఆయన పక్కా వ్యూహాలతో టీడీపీని మట్టి కరిపిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మరింత ఉత్సాహంగా పని చేయడానికి సంసిద్ధంగా ఉన్నారంటున్నారు.

ఘనంగా విప్పర్రు అమ్మవార్ల జాతర ఉత్సవాలు

పెంటపాడు: పెంటపాడు మండలం పడమరవిప్పర్రు గ్రామ దేవతలైన మహంకాళమ్మ, మహాలక్ష్మమ్మ అమ్మవార్ల జాతర ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవార్లను ప్రతిష్ఠించి ప్రత్యేక సేవాకార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం రాత్రి భారీ ఉత్సవసామాగ్రితో అమ్మవార్లను ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయ యకమిటీ ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆసాదుల నృత్యాలు, తీన్మార్ డప్పులు, బాణసంచా తదితర ఉత్సవ సామగ్రితో అమ్మవార్లకు గవళ్లగుడుపు సేవాకార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, ఆడపడుచులతో గ్రామం ఉత్సవ కళ సంతరించుకుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ దేవతలకు ప్రతి ఏటా జాతర్లు, సేవకార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామాలు సుభిక్షంగా ఉంటాయన్నారు.



అమ్మవారిని దర్శించుకుంన్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, తదితరులు

ఆక్వా బోర్డు ఉపాధ్యక్షుడు వడ్డి రఘురాం, మాజీ ఎమ్మెల్యే, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పసల కనక సుందరరావు, సర్పంచ్ తెంటు జయలక్ష్మి, కోసూరి వెంకట్రాజు, ఎంపీటీసీ యండ సరస్వతి, మాజీ సర్పంచ్ పసల గంగారామచంద్రన్, డొకల నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బోణం వీరయ్య, కశిరెడ్డి అబ్బాయి తదితరులు అమ్మవార్లను దర్శించుకున్నారు.

యువకుడి మృతిపై కేసు నమోదు

పెదవేగి: పెదవేగి మండలం లక్ష్మీపురం పంచాయతీ ఎంఆర్‌సి కాలనీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతిచెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పెదవేగి ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. పెదవేగి మండలం రాట్నాలకుంట గ్రామానికి చెందిన తాడేపల్లి సుధీర్, తోట సురేష్‌లు శనివారం రాత్రి ముండూరులోని బంధువుల ఇంటికి వెళ్ళి, రాత్రి తొమ్మిది గంటల సమయంలో తిరిగి వస్తున్నారు. ఎంఆర్‌సికాలనీ దాటిన తరువాత జాతీయ ఆయిల్‌పామ్ పరిశోధనా సంచలనాలయం ఎదురుగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో సుధీర్(23) అక్కడికక్కడే మృతిచెందగా, సురేష్‌ను ఏలూరు తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో విజయవాడలో ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

నాటు తుపాకీ స్వాధీనం

ముదినేపల్లి రూరల్: అనుమతి లేకుండా వినియోగిస్తున్న నాటుతుపాకీని ఎస్సై డి.వెంకటకుమార్ స్వాధీనం చేసుకుని బాధ్యుడైన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఎన్నికల సందర్భంగా పెట్రోలింగ్ చేస్తుండగా.. మండలంలోని ఈడేపల్లి సమీపంలో తమిళనాడుకు చెందిన వెంకటేషన్ శబరి నాటుతుపాకితో చేపలచెరువుపై తిరుగుతుండగా అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. తుపాకీని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

వాలీబాల్ రిఫరీగా పోశయ్య



పోశయ్య, రాష్ట్ర వాలీబాల్ రిఫరీ

పెంటపాడు: రాష్ట్ర వాలీబాల్ రిఫరీగా పెంటపాడు ప్రభుత్వ బేసిక్ స్కూలుకు చెందిన ఎస్.పోశయ్య ఎంపికయ్యారు. 2018 స్పోర్ట్ కోటాలో వాలీబాల్ స్కూలు సహాయకుడిగా పోశయ్య ఉద్యోగం సాధించారు. 2022లో ఢిల్లీలో ఆల్‌ఇండియా సరీ్వసెస్ వాలీబాల్ టోర్నమెంట్‌లో ఏపీ తరపున ప్రాతినిధ్యం వహించారు. వాలీబాల్ మీద ఆసక్తితో ఇప్పటికీ వాలీబాల్ నేర్పిస్తున్నారు. రిఫరీగా అర్హత సాధించడం పట్ల పలువురు అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

షర్మిల విమర్శల్ని ప్రజలు హర్షించరు



చీకటిమిల్లి మంగరాజు

తాడేపల్లిగూడెం (టీఓసీ): గతంలో జగనన్న చెల్లెలిగా షర్మిలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని, ఇప్పుడు పీసీసీ అధ్యక్షురాలిగా వస్తే కనీసం స్పందన లేదని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చీకటిమిల్లి మంగరాజు అన్నారు. పట్టణంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ షర్మిల విమర్శలను ప్రజలు హర్షించడం లేదని చెప్పారు. జగన్‌కు సంబంధం లేని కేసులు పెట్టి, 16 నెలలు జైలులో పెట్టిన విషయాన్ని మర్చిపోయి నేడు ఆమె స్వార్థ ప్రయోజనాల కోసమే విమర్శలు చేస్తున్నారన్నారు. ఆత్మ పరిశీలన చేసుకుని మాట్లాడాలని కోరారు. బాబు మాయలో షర్మిల పడి జగన్‌మోహన్‌రెడ్డిపై అభాండాలు వేస్తున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అగ్రవర్ణ పేదలకు ప్రాధాన్యత ఇచ్చింది వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం మాత్రమేనని వివరించారు.

రేపు చినవెంకన్న క్షేత్రంలో ఉగాది వేడుకలు



క్షేత్రంలో ముస్తాబవుతున్న ఉగాది మండపం

ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చినవెంకన్నకు ఉగాది పండుగే తొలి ఉత్సవం . అందుకే ఈ పండుగకు క్షేత్రంలో ప్రత్యేక స్థానం ఉంది. ప్రతి ఏటా శ్రీవారి వైభవాన్ని చాటేలా ఈ ఉత్సవాలను ఆలయ అధికారులు వైభవంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈనెల 9న సాయంత్రం 6 గంటలకు ఉభయ దేవేరులతో స్వామివారు ఆలయం నుంచి వెండి శేషవాహనంపై బయలుదేరి, ఉగాది మండపం వద్దకు చేరుకుంటారు. అనంతరం మండపంలో శ్రీవారు, అమ్మవార్లను వేంచేపుచేసి అర్చకులు, పండితులు పంచాంగ శ్రవణాన్ని జరిపి, రాశి ఫలాలు చదివి వినిపిస్తారు. ఆ తర్వాత పండిత సత్కారాలు ఘనంగా నిర్వహిస్తారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

పాలకొల్లు అర్బన్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు నచ్చి వైఎస్సార్‌సీపీలో చేరడానికి వందలాది మంది ముందుకు వస్తున్నారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో యలమంచిలి మండలం చించినాడకు చెందిన పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి గుడాల గోపి పార్టీ కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలకొల్లులో విజయం సాధించడానికి సైనికుల్లా పనిచేయాలని కోరారు. పార్టీలో చేరినవారిలో స్థానిక ఆర్ఎంపీ వైద్యుడు సత్తినీడి మదన్‌గోపాల్, నెల్లి ప్రమోద్, చింతా విక్టర్‌బాబు, చింతా రమేష్ ఉన్నారు. వీరిని డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ, సర్పంచ్ దంగేటి రాజమణి, ఉపసర్పంచ్ రుద్రరాజు సూర్యనారాయణరాజు(చిన్న), ఎంపీటీసీ నల్లి సంధ్యారాణి నరేష్, మాజీ ఎంపీటీసీ విప్పర్తి సాయిబాబా, రిటైర్డు ఎంఈవో ముదునూరి రంగరాజు, ముంగండ మణికంఠ, వడ్డి రారాజు, చిరంజీవి, బెనర్జీ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.



పాలకొల్లులో పార్టీ కండువాలు వేసి స్వాగతిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి

ఉండి మండలంలో..

ఉండి: మండలంలోని పెదపుల్లేరులో 25 కుటుంబాలు, చినపుల్లేరులో 10 కుటుంబాలు టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నర్సింహరాజు పార్టీ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరు మంచి చేస్తున్నారు, ఎవరు చెడు చేశారు అన్న విషయాన్ని ప్రజలు గ్రహించారన్నారు. అందుకే స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, ఏఎంసీ ఛైర్మన్ బొక్కా వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు కరణం పార్వతీ వెంకటేశ్వరరావు, పెన్మత్స సావిత్రమ్మ రామరాజు, బొర్రా తాతయ్య, బొచ్చుల పరశురాముడు పాల్గొన్నారు.



పెదపుల్లేరులో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ, జనసేన కుటుంబాలతో పీవీఎల్ నర్సింహారావు



పెద అమిరం పార్టీ కార్యాలయంలో టీడీపీ, జనసేన నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న పీవీఎల్

వైఎస్సార్‌సీపీలో చేరిక

కాళ్ల: కాళ్ల మండలం పెద అమిరం పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం రాత్రి పాలకోడేరు మండలం గొల్లలకోడేరు గ్రామానికి చెందిన టిడిపి, జనసేన పార్టీకి చెందిన సుమారు 50 మంది నాయకులు కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి పీవీఎల్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉండి ఏఎంసి వైస్ ఛైర్మన్ చేకూరి రాజా నరేంద్ర కుమార్, డివెంకటపతి రాజు, హనుమంతు, పెన్నాడ గోపాలకృష్ణంరాజు, గొల్లలకోడేరు గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకే బీసీల మద్దతు

యలమంచిలి: బీసీల ఆత్మగౌరవం పెంచి వారికి రాజ్యాధికారాన్ని దగ్గర చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్‌సీపీకే రాష్ట్రంలోని బీసీ సంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆల్ ఇండియా బీసీ ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని గుంపర్రు గ్రామ పంచాయతీ కడిమిపుంతలో బీసీ నాయకుడు తుంగా నాగేశ్వరరావు కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ శాతాన్ని పెంచడం ద్వారా జగన్‌మోహన్‌రెడ్డి బీసీల ఆత్మగౌరవాన్ని పెంచారన్నారు. 2019 ఎన్నికలకు ముందు పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ మేరకు జాతీయ బీసీ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. ఓపెన్ కేటగిరీలో కూడా బీసీలకు అవకాశం ఇవ్వడం జగన్‌మోహన్‌రెడ్డికి బీసీలపై ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. రాజకీయ పదవుల్లోనే కాక నామినేషన్ వర్కుల్లో బీసీలకు ప్రాధాన్యం ఇచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిది అన్నారు. ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడం ద్వారా దేశంలోనే అత్యంత సమర్థనీయమైన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని భావిస్తున్నట్లు చెప్పారు. బీసీలంతా అండగా నిలిచి రెండోసారి ముఖ్యమంత్రిని చేస్తారని వెంకటేశ్వరరావు చెప్పారు. బీసీ నాయకుడు తుంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి పాలకొల్లు ఎమ్మెల్యేగా గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)ని, నరసాపురం ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించి రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని చెప్పారు. సమావేశంలో శెట్టిబలిజ సంఘ ఉభయ తెలుగు రాష్ట్రాల సహాయ కార్యదర్శి కడలి శ్రీప్రసాద్, ఆచంట నియోజకవర్గ బీసీ సంఘాల అధ్యక్షుడు కాండ్రేకుల త్రిమూర్తులు పాల్గొన్నారు.



కడిమిపుంతలో మాట్లాడుతున్న బీసీ ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

పారదర్శకంగా అర్హులందరికీ పథకాల లబ్ధి

అత్తిలిలో పలు సంఘాల ఆత్మీయ సమావేశాల్లో మంత్రి కారుమూరి


అత్తిలి రామన్నపేట వెలమ సంఘీయుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి


అత్తిలి మట్టపర్తి గరువు శెట్టిబలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: కుల, మత, పార్టీ బేధాల్లేకుండా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఏకైన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమేనని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అత్తిలిలో ఆదివారం నిర్వహించిన పలు సంఘాల ఆత్మీయ సమావేశాల్లో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు మంచి చేసిన ఏకైక నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పేదలకు అండగా నిలబడి కార్పొరేట్‌లకు పట్టంకట్టే చంద్రబాబులాంటి పెత్తందార్లతో పోరాడుతున్న సీఎం వైఎస్ జగన్‌కు మీరంతా అండగా నిలబడి మరల ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ప్రజలకు అందిన సంక్షేమాన్ని మరొక్కసారి గుర్తించి ఓటు వేసే దిశగా వారిని సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలకు ఏ మంచి జరిగిందో, గత చంద్రబాబు హయాంలో ఏ పరిపాలన జరిగిందో చెప్పాలని సూచించారు. జగన్ చెప్పాడంటే చేస్తాడనే నమ్మకం ప్రజల్లో బలంగా నాటుకుందని, రానున్న ఎన్నికల్లో సైతం అదే ఒరవడిని కొనసాగిస్తారని స్పష్టం చేశారు. అందరి మంచి కోరుకునే వ్యక్తి కాబట్టే జగనన్న బస్సుయాత్రలు, సిద్ధం సభలకు ప్రజాదరణ విపరీతంగా వస్తోందని, అది చూసి చంద్రబాబు కూటమి తట్టుకోలేకపోతుందని ఎద్దేవా చేశారు. అత్తిలిలోని గోగులమ్మ పేటలో తూర్పు కాపులు, రామన్నపేటలో వెలమ సంఘం వారితో, మట్టపర్తిగరువులో శెట్టిబలిజ సంఘంతో, చిన్నపేటలో ఎస్సీ సామాజిక వర్గంతో నిర్వహించిన ఆత్మీయ సమాశాల్లో భారీగా ఆయా సంఘాల నాయకులు, సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్ధరాతి భరణిప్రసాద్, అత్తిలి మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, సర్పంచ్ గంటా విజేత, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు కూనపరెడ్డి జయరాజు, కందుల సత్యనారాయణ, ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్, బీసీ సంఘ నేతలు దాసరి శ్రీనివాస్ ఎంపీటీసీ రంభ సుజాత, బీసీసెల్ అధ్యక్షులు రంభ సూరిబాబు, చిటకన వెంకట్రావు, బల్లిపాడు సర్పంచ్ కసిరెడ్డి బాలాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి వెలగల అమ్మిరెడ్డి, కంకటాల సతీష్, అత్తిలి పట్టణ అధ్యక్షులు పోలినాటి చంద్రరావు, రంభ రాంబాబు, సబ్బితి రాజేష్, గంటా నాగరాజు, బుడితి సుజన్‌కుమార్, కోరుకొల్లు వెంకట్రావు, పెచ్చెట్టి రామకృష్ణ, కాసగాని అబ్బులు, అంతర్వేది పాల్గొన్నారు.

వైఎస్ జగన్ పాలనను మెచ్చే వైఎస్సార్ సీపీలో చేరికలు


అత్తిలి రామన్నపేటలో టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారితో మంత్రి కారుమూరి


అత్తిలి చినపేటలో టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారితో మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ప్రజలు, వివిధ పార్టీల నాయకులు నీరాజనాలు పడుతూ వైఎస్సార్‌సీపీ కుటుంబంలో చేరుతున్నారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అత్తిలిలో టీడీపీ, జనసేన పార్టీల నుంచి మంత్రి కారుమూరి సమక్షంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నిర్వహించిన ఉన్నతాధికారుల సమావేశంలో మావారికి మాత్రమే మంచి జరగాలని ఆదేశాలు జారీచేశారని, కానీ మీ జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత అర్హతే ప్రామాణికంగా కులం, మతం, పార్టీ బేధాల్లేకుండా అన్ని వర్గాలకు మంచి చేయాలని చెప్పారని గుర్తు చేశారు. నాకు ఓటేయని వారికి కూడా నేను ముఖ్యమంత్రిని కాబట్టి అందరికి మంచి జరగాల్సిందేనని ఇందులో ఎటువంటి మార్పులు ఉండబోవని అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. అదే స్ఫూర్తితో వలంటీర్లు అర్హత ఉంటే చాలు వారికి ఏ పథకం వర్తిస్తుందో గుర్తించి వారికి లబ్ధి చేకూర్చారని అన్నారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో పేద ప్రజలను జలగల్లా పీల్చేశారని, కానీ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నిప్పుల్లా పనిచేశారని ప్రశంసించారు. టీడీపీకి, వైఎస్సార్‌సీపీకి ఉన్న తేడాను ప్రజలు గుర్తించాలని, ఎవరు మనకు మంచి చేశారనే విషయాన్ని ఆలోచించుకోవాలని కోరారు. రామన్నపేటలో టీడీపీ, జనసేన పార్టీల నుంచి 50 కుటుంబాలు, మట్టపర్తి గరువులో 40 కుటుంబాలు, చినపేటలో 30 కుటుంబాలు మంత్రి కారుమూరి సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, ఏఎంసీ చైర్మన్ బుద్ధరాతి భరణిప్రసాద్, అత్తిలి మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ, అత్తిలి సర్పంచ్ గంటా విజేత, ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు కూనపరెడ్డి జయరాజు, కందుల సత్యనారాయణ, గోగులమ్మ పేట నాయకులు సిసిని నాగేశ్వరరావు, దాసరి శ్రీనివాస్, రామన్నపేట నాయకులు రంభ సూరిబాబు, రంభ సుజాత, రంభ రాంబాబు పాల్గొన్నారు.

చురుగ్గా ఉపాధి హామీ పనులు


మాధవరం గ్రామంలో చెరువు పూడిక తీత పనులు చేస్తున్న దృశ్యం


పని ప్రాంతంలో టెంట్లు ఏర్పాటు చేసిన దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకం పనులు చురుగ్గా సాగుతున్నాయి. 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను 3.20 లక్షల పని దినాలను గుర్తించారు. ఇందుకు సంబంధించి పనులను ఉపాధి హామీ పథకం సిబ్బంది గుర్తించారు. ప్రధానంగా నీలాద్రిపురం, జగ్గన్నపేట, కొమ్ముగూడెం, మాధవరం, దండగర్ర, జగన్నాథపురం, అప్పారావుపేట, మెట్ట ఉప్పరగూడెం, వెంకట్రామన్నగూడెం, చినతాడేపల్లి, పెదతాడేపల్లి తదితర గ్రామాల్లోని చెరువులు, పంట కాలువ, తాడిపూడి కాలువలో ఉపాధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో 80 శాతం నిర్దేశిత 3.20 లక్షల పనిదినాలను సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీఓ ఎస్.సుబ్రహ్మణ్య శర్మ తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉండటంతో పని ప్రాంతాల్లో కూలీలకు అవసరమైన టెంట్లు, మంచినీరు, వైద్య సదుపాయం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పనులు కావాల్సిన కూలీలు సచివాలయాలను సంప్రదించి పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. వీలైనంత ఎక్కువ మందికి పని దినాలు కల్పిస్తామన్నారు.

వృద్ధుల ఇళ్లకు వెళ్లి వైద్య సేవలు

తణుకు టౌన్: తణుకు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నిషా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సంచార వైద్యశాల ద్వారా ప్రతి ఆదివారం నిర్వహించే ఉచిత వైద్య సేవల కార్యక్రమంలో భాగంగా ఆదివారం తణుకులోని వివిధ ప్రాంతాల్లోని 8 మంది వృద్ధులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య సేవలందించినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.కరుణాకర్ చౌదరి చెప్పారు. నేత్ర వైద్యులు డాక్టర్ హుస్సేన్ అహ్మద్, జనరల్ వైద్యులు సుంకవల్లి నీలు మహేంద్ర తణుకు పాతూరు, పైడిపర్రు, తదితర ప్రాంతాల్లోని పర్యటించి నడవలేని 8 మంది వృద్ధులకు వైద్యపరీక్షలు, జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగిన ఆరోగ్య సూచనలు, సలహాలను అందించారు. అసోసియేషన్ సభ్యులు వేల్పూరుకు చెందిన కోరా సత్యనారాయణమూర్తి ఆర్థిక సహాయంతో ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అసోయేషన్ కార్యదర్శి కేవీ సత్యనారాయణ, కోశాధికారి ఆర్జి భాస్కరరావు, సభ్యులు గిరిజాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంపైనే ప్రజల్లో నమ్మకం

ఆకివీడు: జగన్ ప్రభుత్వంపై ప్రజలు నమ్మకంతో ఉన్నారని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్, నగర పంచాయతీ కో–ఆప్షన్ సభ్యురాలు మన్నే లలితాదేవి అన్నారు. స్థానిక నగర పంచాయతీ పరిధిలోని 8వ వార్డులో ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబం సీఎం వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలతో లబ్ధి పొందారన్నారు. సంక్షేమ లబ్ధి పొందిన ప్రజలు ఎంతో సంతోషంతో ఇంటింటా ప్రచారానికి వెళుతున్న తమను సంతోషంగా ఆహ్వానిస్తున్నారని చెప్పారు. పథకాలు పొందని వారు కూడా జగన్ ప్రభుత్వం చాలా బాగా పనిచేస్తోందని, విద్య, వైద్య రంగాలకు, పారిశ్రామిక ప్రగతికి సీఎం జగన్ చేస్తున్న కృషిని అభినందిస్తున్నారని చెప్పారు. ఆరోగ్యశ్రీతో ఎంతో మంది ప్రాణాల్ని జగన్ కాపాడారని లలితాదేవి ఓటర్లకు చెప్పారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

సోమేశ్వరుడికి భస్మాభిషేకం


గునుపూడి సోమేశ్వర జనార్దన స్వామికి భస్మాభిషేకం చేస్తున్న దృశ్యం


గునుపూడి సోమేశ్వర జనార్దనస్వామిని సుందరంగా అలంకరించిన దృశ్యం

భీమవరం (ప్రకాశం చౌక్): పట్టణంలోని పంచారామక్షేత్రం శ్రీ ఉమాసోమేశ్వర జనార్దన స్వామి వారి దేవస్థానంలో కొలువైన శ్రీఉమాసోమేశ్వర స్వామివారికి శోభాకృత నామ సంవత్సరం చివరి మాస శివరాత్రి సందర్భంగా ఆదివారం భస్మాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు కందుకూరి సోంబాబు, టేకూరి రామకృష్ణ ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారికి ప్రత్యేక భస్మాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి డి.రామకృష్ణంరాజు మాట్లాడుతూ లోక కల్యాణార్థం స్వామి వారికి భష్మాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా బలుసులమ్మ రథోత్సవం



బలుసులమ్మ అమ్మవారి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం, ఆకట్టుకున్న గరగ నృత్యాలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): క్రోధి నామ ఉగాది మహోత్సవాలు సందర్భంగా పట్టణ ఇలవేల్పు బలుసులమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం ఆలయ అర్చకులు ప్రదీప్‌శర్మ, గోపినాథ్‌శర్మ, మల్లికార్జున శర్మలతో మంగళ వాయిద్యాలతో విశేష పూజలు, గణపతి పూజలు చేశారు. సాయంత్రం పట్టణ పురవీధులలో నూతన రథంలో అమ్మవారని తీన్‌మార్ డప్పులతో, మేళా తాళాలతో, గరగ నృత్యాలతో అమ్మవారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం అమ్మవారిని బలుసులమ్మ ఆలయానికి తీసుకువచ్చి పూజలు చేశారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

కాళ్ల: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుని జాగ్రత్తలు పాటించాలని కాళ్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఎస్.సునీల్ సూచించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కాళ్ల పీహెచ్‌సీ వద్ద వైద్యులు సునీల్ ఆధ్వర్యంలో వైద్య అధికారులు, సిబ్బంది ఆదివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు సునీల్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని మంచినీళ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచనలు చేశారు. వృద్ధులు, పెద్దవాళ్లు తగిన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ డి.విజయవతి, పీహెచ్‌ఎన్ డి.చండిరాణి, పి.సుబ్బలక్ష్మి, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి


రొక్కాల నాగబుజ్జి

తాడేపల్లిగూడెం అర్బన్: శారీరక మానసిక ఆరోగ్యం కోసం పోషక విలువలతో కూడిన సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని తాడేపల్లిగూడెం ప్రభుత్వ సబ్ డివిజన్ విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యులు రొక్యాల నాగబుజ్జి తెలిపారు. ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తాడేపల్లిగూడెంలో ఆదర్శ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి రొక్కాల ఆశీర్వాదం అధ్యక్షతన కార్యాలయం వద్ద విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రొక్కాల నాగబుజ్జి మాట్లాడుతూ వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మానవ శరీరానికి సరిపడినంత పోషక విలువలతో కూడిన ఆహారంతో పాటు శరీరానికి అవసరమైన మంచినీరు తాగాలని, వ్యాయా మం చేయాలని అన్నారు. బీపీ, షుగర్‌లను, అదుపులో ఉంచుకోవాలని ఒత్తిడిని జయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని కిరణ్మయి, విద్యార్థులు, ఆదర్శ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ


రోగులకు పండ్లు అందజేస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశం చౌక్): ప్రపంచ ప్రాణికోటిలో మానవజన్మ పవిత్రమైనదని, ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ నియమ నిష్ఠలతో ఉంటే నిండు నూరేళ్లు జీవించవచ్చని సేయింట్ మెరిస్ ఆసుపత్రి సుపీరియర్ డాక్టర్ సిమిలీ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, సేయింట్ మెరిస్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. సిమిలీ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణ కాలుష్యం వల్ల అంతుపట్టని రోగాలు వస్తున్నాయని, నిరంతరం ఆరోగ్య రక్షణపై దృష్టి పెట్టాలని, నిర్లక్ష్యంగా ఉంటే ప్రాణాంతకమని అన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిస్టర్ అనిత్ మాట్లాడుతూ బాలింతలు తమ పిల్లలకు తల్లిపాలు పట్టడం ఆరోగ్యకరమని, ప్రతిఒక్కరూ వేడి చేసిన మంచినీటిని తీసుకోవాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈ ఏడాది 'నా ఆరోగ్యం–నా హక్కు' అనే నినాదంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ వ్యాప్తంగా కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. అనంతరం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిస్టర్ సెలీనా, సిస్టర్ లీసా, సిస్టర్ ఆర్మదా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా భోగేశ్వరస్వామి కల్యాణం

కాళ్ల: బొండాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీజనార్దనస్వామి, భోగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా ఆదివారం రాత్రి భోగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం వైభోగంగా నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు హాజరయ్యారు. ఉండి ఏఎంసీ మాజీ చైర్మన్ మందే నాగరాజు, ఆలయ చైర్మన్లు కోట వెంకట రామ సూర్యనారాయణ, మందపాటి రాము ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణం నిర్వహించారు. అనంతరం ఆలయంలో వేద పండితులు బ్రహ్మశ్రీ దోనేపూడి కృష్ణ పరమాత్మ, శ్రీమాన్ వాడపల్లి రామాచార్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మన్నే శ్రీనివాస్, ఆలయ ఈవో అంజనేయరాజు, మన్నే సోమేశ్వరరావు, పెనుమత్స రంగరాజు, మేక వెంకన్న బాబు, గ్రామ పెద్దలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ భేష్


తణుకులో వైద్య శిబిరంలో మందులు అందిస్తున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు సజ్జాపురంలోని శ్రీరామకృష్ణ మఠంలో ఆదివారం తణుకుకు చెందిన ముళ్లపూడి డెంటల్ అండ్ షేషియల్ ఈస్తెటిక్స్ క్లినిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్, డెంటల్ అండ్ కాస్మొటాలజి మెగా వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన వైద్యులు డాక్టర్ కిషోర్ వల్లభనేని, డాక్టర్ నితీష ముళ్లపూడిలను మంత్రి కారుమూరి అభినందించారు. అనంతరం ఆస్పత్రి యాజమాన్యం సహకారంతో రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

మహాశివుడికి అభిషేకాలు


శివుడికి అభిషేకం చేస్తున్న దృశ్యం

ఆకివీడు: అమావాస్య ముందురోజు వచ్చే మాసశివరాత్రి సందర్భంగా ఆదివారం స్థానిక ధర్మపుర అగ్రహారంలోని పురాతన శివలింగానికి ప్రత్యేకాభిషేకాలు వైభవోపేతంగా చేశారు. ఈ సందర్భంగా శివలింగానికి పండ్ల రసాలతో, పంచామృతం, ఆవుపాలతో అభిషేకాలు చేశారు. అర్చకులు సుదర్శనాచార్యులు మాట్లాడుతూ మాస శివరాత్రి రోజు శివుడికి అభిషేకాలు చేయడం ద్వారా ప్రజల జీవన ఆరోగ్య విధానాల్లో మార్పులు సంభవిస్తాయని, మంచి జరుగుతుందని చెప్పారు.

9 నుంచి పేరంటాలమ్మ జాతర

ఉండి: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వెలివర్రులో ప్రసిద్ధిగాంచిన వీరపేరంటాలమ్మ అమ్మవారి 71వ వార్షిక జాతర మహోత్సవాలు ఈ నెల 9 నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ ఫణిరామకిశోర్ ఆదివారం చెప్పారు. ఈ నెల 18వ తేదీ వరకు కొనసాగే ఈ జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. పలు జిల్లాల నుంచి అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులంతా గమనించి ఈ వార్షిక మహోత్సవాల్లో పాల్గొనాలని కోరారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

ఉండి: మహదేవపట్నంలో ఓ యువతి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. గ్రామంలో ఈ నెల 6వ తేదీన కుటుంబ సభ్యులు పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి రాగా యువతి ఇంట్లో కనిపించలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం తెలిసిన ప్రాంతాల్లో, బంధువుల ఇళ్ల వద్ద వెదికినా ఫలితం లేకపోయింది. దీంతో ఆదివారం పోలీసులను ఆశ్రయించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై ఎం.లక్ష్మణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్‌కేకు ఉగాది కవి పురస్కారం

పెనుగొండ: ప్రముఖ కవి, రచయిత ఎన్‌కే నాగేశ్వరరావుకు శ్రీశ్రీ జాతీయ కళావేదిక ఉగాది కవి పురస్కారం దక్కింది. ఆదివారం అమలాపురంలో నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనంలో నాగేశ్వరరావును సత్కరించి, పురస్కారాన్ని అందించారు. సత్కారాన్ని కళావేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్, రాష్ట్ర కార్యదర్శి మాకే బాలార్జున సత్యనారాయణ, జిల్లా శాఖ కన్వీనర్ బీవీవీ సత్యనారాయణ అందించారని నాగేశ్వరరావు స్థానిక విలేకరులకు తెలిపారు.

వృద్ధుల ఆశ్రమానికి మంచాల అందజేత

భీమవరం (ప్రకాశం చౌక్): వృద్ధులకు సేవ చేయడం భగవత్ సేవతో సమానమని పలువురు వక్తలు అన్నారు. జిల్లా సర్వోదయ మండలి అధ్వర్యంలో వీరమ్మ చెరువు గట్టు వద్ద ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమానికి దాతల సహకారంతో రూ.15 వేల విలువ చేసే మూడు మంచాలను అందించారు. వృద్ధుల ఆశ్రమం నిర్వాహకులు కొక్కండ వీరబ్రహ్మం మాట్లాడుతూ దాతల సహకారంతో 30 మంది వృద్ధులతో ఆశ్రమం నిర్వహిస్తున్నామని, దాతలందిస్తున్న సహకారం వెలకట్టలేమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రముఖ వ్యాపారవేత్త సత్యనారాయణ సహకారంతో మంచాలను అందించామని అన్నారు.